ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ

# ప్రజాసేవా కేంద్రం

## తహసిల్దారు వారి కార్యాలయము

| వరుస సంఖ్య | జారీ చేయు పత్రములు | కాల పరిమితి రోజులు | చెల్లించ వలసిన | పొందు పరచవలసిన సంభంధిత పత్రములు |
|---|---|---|---|---|
| 1. | పహాణి అడంగలు నకల (ఒక పేజి) | 1 | 10/- | -- |
| 2. | ఆర్.ఒ.ఆర్.-1.బి నకలు (ఒకపేజి) | 1 | 10/- | -- |
| 3. | యఫ్.యం.బి. నకలు (ఒక పేజి) | 1 | 10/- | -- |
| 4. | గ్రామ పటము నకలు (ఒకపేజి) | 1 | 10/- | -- |
| 5. | గత ఫసలీల అడంగలునకల (1సంవత్సరమునకు) | 7 | 10/- | -- |
| 6. | పట్టాదారు పాసుపుస్తకము/ పరివర్తనల కొరకు అర్జీ | 45 | 50/- | రిజిష్టర్డ్ డాక్యుమెంట్స్ /పౌతి డాక్యుమెంట్స్/డి.కె.టి.పట్టా. |
| 7. | డూప్లికేట్ పట్టాదారు పాసుపుస్తకము జారి | 45 | 100/- | 1.బి నకలు & యఫ్.ఐ.ఆర్.కాపీ |
| 8. | యఫ్.లైను పిటీషన్లు | 30 | 250/- | అనుభవ స్వభావము యొక్క ఆధారపత్రము (1-B,PPB,RSR, పౌతి, డి.కె.టి.పట్టా) |
| 9. | సబ్.డివిజన్ కొరకు అర్జీ | 45 | 200/- | |
| 10. | కీ రిజిష్టరు / నకలు కుటుంబ సరఫరాకార్డులు | 1 | 10/- | -- |
| 11. | కుటుంబ సరఫరా కార్డులు బదిలీ. | 30 | 10/- | రేషన్ కార్డు& రెసిడెన్స్ సర్టిఫికేట్ |
| 12. | జనన ధృవీకరణ పత్రము (1సం. తరువాత). | 30 | - | రేషన్ కారు+రూ.50/- నోటరీ అఫిడివిట్ |
| 13. | మరణ ధృవీకరణ పత్రము (1సం. తరువాత) | 30 | - | రేషన్ కార్డు+రూ.50/- నోటరీ అఫిడివిట్ |
| 14. | శాశ్వత కుల, స్ధిరనివాస ధృవీకరణ పత్రములు. | 15 | - | రేషన్కార్డు& T.C |
| 15. | కుల ధృవీకరణ పత్రము. | 7 | - | రేషన్కార్డు& T.C |
| 16. | రెసిడెన్స్ సర్టిఫిపేట్. | 1 | - | రేషన్కార్డు |
| 17. | ఆదాయ ధృవీకరణ పత్రము(తాత్కాలిక). | 1 | - | రేషన్కార్డు |
| 18. | కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రము. | 20 | - | రేషన్కార్డు |
| 19. | ప్రాపర్టీ సర్టిఫికేట్ | 7 | - | రేషన్ కార్డు+రూ.50/- నోటరీ అఫిడివిట్ |
| 20. | నాన్ -క్రిమి లేయర్ సర్టిఫికేట్. | 7 | - | రేషన్ కార్డు+రూ.50/- నోటరీ అఫిడివిట్ |

తహసిల్దారు.

............................ మండలం

## గమనిక

1. ప్రతి అర్జీని నిర్ణీత / నిర్దేశిత నమూనా దరఖాస్తులోనే సమర్పించుకోవలెను. తెల్లకాగితములో వ్రాసుకున్న అర్జీలుఅనుమతించబడవు.
2. దరఖాస్తు తో పాటు అందు పొందుపరచిన పత్రములన్నియు జతరచవలెను.
3. ప్రతి అర్జీకి నిర్దేశించిన రుసుమును అర్జీదారుడు చెల్లించవలెను, మరియు తప్పనిసరిగా రసీదు అడిగి తీసుకోవలెను.

## పట్టాదారు పాసు పుస్తకం పొందడం కొరకు

1. తహసిల్దారు గారికి (ఫారం-6) అర్జీతో పాటుగా, ప్రభుత్వ భూమి అయివుంటే డి.ఫామ్ పట్టా నకలు, సొంత పట్టా భూమి అయివుంటే రిజిష్టర్ క్రయ దస్తా వేజులు/వీలునామా/బహుమతి పత్రాలు/కోర్టు డిక్రీ పత్రాలు/పార్టిషన్ డీడ్ నఖలు, రేషన్ కార్డు నఖలు, నాలుగు పాస్ పోర్టు సైజు ఫోటోలు, అడంగల్ మరియు 1-బి కాపీని అర్జీతో పాటు జతచేసి తహశిల్దారు గారికి అందచేయవలెను. దీనికి ప్రజాసేవ కేంద్రంలో 50-00 చెల్లించవలెను. ఇందుకు గాను ఫారమ్ -6 రశీదు తప్పనిసరిగా తహశిల్దారు కార్యలయం నుండి తీసుకొనలెను. అండంగల్ మరియు 1-బి, కాఫీలు ప్రజా కేంద్రంలోనే పొందవచ్చును.
2. అర్జీ పై విచారణ నిమిత్తం దరఖాస్తుదారుడికి నోటిసు ఇస్యూ, అభ్యంతరాలు వుంటే 30 రోజులలో తెలియ జేయవలెనని ఫామ్ -8 బహిరంగ విచారణ నోటీసులు ప్రకటిస్తారు.
3. నిర్ణయించిన తేదీన గ్రామస్తులు /గ్రామ రెవెన్యు అధికారి/గ్రామ సేవకుల సమక్షంలో తహశిల్దారు విచారణ చేస్తారు.
4. ఇరు పక్షాల వాదనలు రికార్డు చేసిన పిదప సమర్పించిన ఆదార పత్రాలను స్వీకరించి, భూమిపై దరఖాస్తు దారుని 'సాగు' నమోదు చేస్తూ ఎలాంటి అభ్యంతరాలు లేనట్లైతే సరిహద్దు రైతుల సమక్షంలో పంచనామ చేస్తారు.
5. విచారణ పూర్తి అయిన పిదప నివేదికను తయారు చేస్తారు, తహశిల్దారు గారు తన కార్యలయములో గల అడంగల్, 1-బి, డైగ్లాట్/ ఆర్.యస్.ఆర్ ను తనికి చేసి వివరములన్నియు సరి చూసుకొని పట్టాదారు పాసు పుస్తకం/టైటిల్ డీడ్ ల జారీకి ఉత్తర్వులు ఇస్తారు, 1-బి రిజిష్టరులో నమోదు చేస్తారు.
6. పట్టాదారు పాసు పుస్తకం/టైటిల్ డీడ్ పుస్తకంలో దరఖాస్తు దారుని సంతకాలు అయిన తరువాత, తహశిల్దారుగారు సంతకం చేస్తారు. తదుపరి ఆర్.డి.ఒ. సంతకం రాజముద్ర కొరకు టైటిల్ డీడ్‌ను ఆర్.డి.ఒ కార్యాలయానికి పంపుతారు, అక్కడ ఆర్.డి.ఒ గారి కౌంటర్ సంతకం రాజముద్రను ముద్రించిన తరువాత టైటిల్ డీడ్‌ను, ఫామ్ -17 జారీ రిజిష్టరులో నమోదు చేస్తారు. ఆ తరువాత అర్జీదారునికి అందచేస్తారు.
7. ప్రజా సేవా కేంద్రంలో అర్జీ సమర్పించి, రసీదు తీసుకున్న రోజు నుండి 45రోజుల లోపల పైన పేరొన్న ప్రక్రియ అంతయు పూర్తి చేస్తు అర్జీదారునకి పట్టా దారు పాసు పుస్తకం మరియు టైటిల్ డీడ్ పుస్తకంను అందచేయవలెను.

## పట్టాదారుల పాసు పుస్తకము /టైటిల్ డీడ పుస్తకం పోగొట్టుకున్నపుడు డూప్లికేట్ కాపీని పొందాలంటే

1. పట్టాదారుల పాసు పుస్తకము టైటిల్ డీడ్ పుస్తకాలు పోగొట్టు కున్నట్లుగా అర్జీతో పాటు, పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చెయ్యాలి(ఎఫ్.ఐ.ఆర్) మరియు 1-బి కాపీని (మీ దగ్గర అందుబాటులో వుంటే పట్టాదారుల పాసు పుస్తకము /టైటిల్ డీడ్ నఖలు) జత చేస్తు ప్రజాసేవా కేంద్రంలో సమర్పిస్తు 100-00 రుసుము చెల్లించాలి, అందుకు తగిన రశీదు తీసుకోవాలి.
2. తహశిల్దారు గారు విచారణ చేసి డూప్లికేట్ పట్టాదారుల పాసు పుస్తకము జారీ చేస్తు మొదటి పేజిలో డూప్లికేట్ కాపీ అని నమోదు చేసి ఆర్.ఒ.ఆర్. 1-బి లోని నిర్ణీత పేజిలో కూడా డూప్లికేట్ పట్టాదారుల పాసు పుస్తకము జారీ చేసినట్లుగా నమోదు చేసి దరఖాస్తు దారునకు అందచేస్తారు. అలాగే రెవెన్యు డివిజన్ అధికారి కూడా దరఖాస్తు అందిన వెంటనే, విచారించి, దృవపరచిన తరువాత డూప్లికేట్ టైటిల్ డీడ్‌ను జారీ చేస్తారు,

## సర్వే ఎఫ్-లైన్ (భూమి సరిహద్దులు చూపించుట) మరియు సబ్ డివిజన్ (భూమికి బిన్నాలు పెట్టడం)

1. భూమి సరిహద్దులు చూపించవలయునని కోరుతున్న వ్యక్తి సంభందిత భూమి సర్వే నెం, విస్తీర్ణం, రెవెన్యూ గ్రామం మరియు పేరు తెలుపుతూ అర్జీతో పాటు డి.ఫోమ్ పట్టా/పట్టా దారు పాసు పుస్తకం /టైటిల్ డీడ్ పుస్తకం నకలు, అడంగల్ నకలు, రూ.250-00 చెల్లిస్తూ తహశిల్దారు కార్యలయంలో సమర్పించి రశీదు తీసుకోవాలి.
2. సర్వే కొరకు ఒక భూమి మీద చలాన రూ.250-00 కడితే 6 నెలలు వరకు చెల్లు బాటు అవుతుంది.
3. అర్జి అందిన వేంటనే మండల తహశిల్దారుగారు, మండల సర్వేయరు గారికి సర్వే చేయమని ఆదేశిస్తారు.
4. మండల సర్వే అర్జీలు అందిన వెంటనే ఎఫ్ లైన్ చేయవలసిన, భూమి హంసాయి దారులకు నాలుగు వైపుల వున్నరైతులు ఫలానా తేదినాడు హాజరు కావలయునని నోటీసు ఇస్తారు.
5. భూమి వద్ద హాజరు కావలసిన రోజున హంసాయిదారు మరియు అర్జీదారు వారి భూమికి సంబందించిన భూమి డాక్యుమెంట్‌ను తీసుకొని హాజరు కావాలి.
6. దరఖాస్తు దారు అర్జీ పెట్టుకున్న 15 రోజులలోగా సర్వే పనిని పూర్తి చేయాల్సి వుంటుంది.
7. మండల సర్వేయరు భూమికి హద్దులు చూపించి స్టేట్‌మెంట్ రికార్డు చేసి తహశిల్దారుకు నివేదిక సమర్పిస్తారు.
8. ప్రజా సేవా క్రేంద్రంలో అర్జీ సమర్పించి, రసీదు తీసుకున్న రోజు నుండి 30 రోజుల లోపల పైన పేర్కొన్న ప్రక్రియ అంతయు పూర్తి చేస్తూ భూమి యొక్క సర్వే మరియు సబ్ డివిజను పూర్తి చేయవలెను.